# జైపాల్‌యాదవ్ గెలుపు కోసం పనిచేద్దాం



ఆమనగల్లులో విలేకరులతో మాట్లాడుతున్న మార్కెట్ వైస్ చైర్మన్ తోటగిరియాదవ్

- కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,
- ఆమనగల్లు మార్కెట్ వైస్‌చైర్మన్ తోటగిరి యాదవ్

కల్వకుర్తి, అక్టోబర్ 30 : కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గెలుపు కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేద్దామని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ 22వ వార్డులో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేసే విధంగా అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు వివరించాలని చెప్పారు. ప్రతి ఇంటింటి వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించాలని, ఎన్నికల పోలింగ్ వరకు విశ్రమించవద్దని సూచించారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తులను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి ఎత్తులను చిత్తు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బోజిరెడ్డి, యాదయ్య, రామస్వామి, ఖాజా, జావెద్, సాదిక్, శ్రీనివాసాచారి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

ఆమనగల్లు, అక్టోబర్ 30 : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి ఘన విజయాన్ని కట్టబెడతాయని, కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ విజయం తథ్యమని ఏఎంసీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట గిరియాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించటం తథ్యమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు పేద ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని సీఎం కేసీఆర్ హయాంలో పేద ప్రజల అభివృద్ధియే ధ్యేయంగా పథకాలు రూపొందించి అమలు చేస్తుందన్నారు. దేశంలోనే సంక్షేమంలో మేటి తెలంగాణ అని ఆయన కొనియాడారు. మన రాష్ట్రంలో అమలవుతున్న ప్రజారంజక సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఆదర్శంగా తీసుకొని వారి రాష్ట్రాలల్లో అమలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందని ఆయన దుయ్య బట్టారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, కమటం వెంకటయ్య, కాలే విక్రం, సైదు లు, కొమ్ము ప్రసాద్, చలీచీమల సతీశ్, మీసాల కృష్ణయ్య, జంతుక శివ, దార యాదయ్య తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



మంత్రి హరీశ్‌రావును కలిసిన అరెకటిక సంఘం రాష్ట్ర నాయకులు

## సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

తలకొండపల్లి, అక్టోబర్ 30 : తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు సబ్బండ వర్గాలను అందుతున్నాయని అరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌జీ అన్నారు. ఆదివారం రాత్రి ఆరెకటిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జహంగీర్‌తో కలిసి ఆయన వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి ఆరెకటికల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి అరెకటికలు మద్దతు తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అరెకటికలు కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని అరెకటికలకు సూచించారు. కార్యక్రమంలో అరెకటిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌జీ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామి ఆలయానికి విరాళం

వెల్దండ, అక్టోబర్ 30 : మండలంలోని కొట్రలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం పలువురు విరాళాలు అందజేశారు. కల్వకుర్తి పట్టణంలో నివాసం ఉండే మిర్చి బండి నిర్వాహకులు సంతోష్‌గౌడ్ రూ.10 వేలు, అక్కి బాలస్వామిగౌడ్ రూ.5 వేలు నగదు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆలయ నిర్వాహకులు అభినందించారు. ఆలయ అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు నాగరాజుగౌడ్, ఉడుతల వెంకటయ్యగౌడ్, అల్లాజీగౌడ్, సాయిలుగౌడ్, నాగయ్యగౌడ్, మడ్డి అంజయ్యగౌడ్, చిల్వేరు వెంకటయ్యగౌడ్, సాయిలుగౌడ్ ఉన్నారు.



ఆర్థిక సాయాన్ని అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## ఉన్నత చదువులకు ఆర్థిక సాయం

కల్వకుర్తి, అక్టోబర్ 30 : కల్వకుర్తి మండలం భగత్‌సింగ్ తండాకు చెందిన సురేఖకు ఉన్నత చదువుల కోసం సోమవారం ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ నుంచి రూ.30 వేల ఆర్థిక సాయాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పంపిణీ చేశారు. పేదరికంతో బాధపడుతున్న సురేఖ ఉన్నత చదువుల కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సత్యం తమ ట్రస్ట్ నుంచి ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఊర్కొండ, అక్టోబర్ 30 : పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలని మహబూబ్‌నగర్ డీపీవో వెంకటేశ్వర్లు ఆదేశించారు. సోమవారం మండలంలోని ఊర్కొండపేట, రేవల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే పోలింగ్‌కు కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యంతోపాటు బాత్‌రూంలు, దివ్యాంగుల కోసం ర్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. అకార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్‌తోపాటు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి..

- బీఆర్ఎస్‌లో చేరిన కుర్మిద్ద తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 30 : రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కల్వకుర్తి మండల వైస్ ఎంపీపీ గోవర్ధన్, కార్మిక సంఘం నాయకులు కౌన్సిలర్ సూర్యప్రకాశ్‌రావు అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం కుర్మిద్దతండాకు చెందిన ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో అగ్రగామిగా నిలవడంతో పాటుగా దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ ఉన్నతికి కృషి చేయాలని, పార్టీ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరే విధంగా చూడాలని కోరారు. అంతకు ముందు ఎంగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపునకు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు కృషి చేయాలని కోరగా తామంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నామని గ్రామస్తులు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నె శ్రీను, రుక్కయ్య, యాదగిరిరెడ్డి, భీముడు, తిరుపతయ్య, ఉపసర్పంచ్ రవీందర్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న కుర్మిద్దతండాకు చెందిన నాయకులు

## పోలీస్ సిబ్బంది కవాతు

ఆమనగల్లు, అక్టోబర్ 30 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆమనగల్లు సీఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బందితో పాటు ప్రత్యేక బలగాలతో కలిసి పట్టణంలోని గుర్రంగుట్టకాలనీ, నుచ్చుగుట్టతండా, ఎర్రబీక్యతండాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎలక్షన్‌లలో ప్రజలు ప్రశాంతంగా ఓటు వేయాలని, ఎటువంటి అల్లర్లు సృష్టించిన , నిబంధనలు ఉల్లంగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కవాతులో ఎస్సై బలరాం, ప్రత్యేక బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆమనగల్లులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, అక్టోబర్ 30 : ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ రాధాకృష్ణ ట్రస్టు తరపున ఆదుకుంటామని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండలంలోని ఏక్వాయిపల్లి గ్రామానికి చెందిన వడ్డె సత్తయ్య సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రాధాకృష్ణ ట్రస్టు తరపున రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ సమాజవ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, ఉపసర్పంచ్ ముత్యాలు, వార్డు సభ్యులు భిక్షపతి, జంగయ్య, నాయకులు శ్రీశైలం, వీరేశ్, జహంగీర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, అక్టోబర్ 30 : మండల కేంద్రానికి చెందిన మంగళగిరి లక్ష్మమ్మ అనే మహిళ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సాయాన్ని పంపించారు. దీంతో మండల నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే పంపించిన డబ్బులను కుటుంబసభ్యులకు అందజేశారు. అదే విధంగా కుటుంబానికి అండగా ఉంటామని, ధైరంగా ఉండాలని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కొట్ర సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, వైస్‌ఎంపీపీ గోపాల్‌నాయక్, గుండాల సర్పంచ్ మైసయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, చలిచీమల నిరంజన్, కృపానందం, రాము, ప్రసాద్, శ్రీను, ప్రభాకర్, గజిని శ్రీను, శేఖర్ తదితరులు ఉన్నారు.